TG/TEL/25/A3731

# నిజం
దృష్టి తెలుగు న్యూస్

WANTED
రిపోర్టర్లు కావలెను
నిజం దృష్టి తెలుగు న్యూస్
దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
సెల్: 9247842354

హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-96 | పేజీలు:-4 | శనివారం 14-03-2026 | వెల: 2-00

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM

## ఇరాన్ సహజ సిద్ధమైన హక్కులను అధికారికంగా గుర్తించాలి



- పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరుతున్న వేళ, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ సంచలన ప్రకటన చేశారు.

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరుతున్న వేళ, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ సంచలన ప్రకటన చేశారు.అమెరికా-ఇజ్రాయెల్ దళాలతో సాగుతున్న యుద్ధానికి ముగింపు పలకాలంటే మిగతా 2లో

## ఇరాన్‌పై దాడులతోనే చమురు ధరలు తగ్గుతాయి



- ఇరాన్‌పై సైనిక చర్యతో చమురు ధరలు తగ్గుతాయన్న డొనాల్డ్ ట్రంప్
- 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'తో ఇరాన్ సైన్యాన్ని నాశనం చేశామని వెల్లడి
- ఇరాన్ వాయుసేన, రాడార్ వ్యవస్థలు పూర్తిగా ధ్వంసమయ్యాయని వ్యాఖ్య

ఇరాన్‌పై అమెరికా చేపట్టిన సైనిక చర్య కారణంగానే ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు తగ్గుతాయని అమెరికా అధ్యక్షుడు మిగతా 2లో

## స్పీకర్ నిర్ణయం శాసన వ్యవస్థ చరిత్రలో చీకటి రోజు




- పార్టీ ఫిరాయింపుల కేసులో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి కి స్పీకర్ క్లిన్ చిట్ ఇవ్వడం ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ స్పూర్తి ని అపహాస్యం చేసినట్టే అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు.
- స్పీకర్ నిర్ణయం శాసన వ్యవస్థ చరిత్రలో చీకటి రోజుగా మిగిలిపోతుందని విమర్శించారు.
- ప్రజలు ఒక పార్టీ గుర్తుపై ఓటు వేసి గెలిపించిన ప్రజాప్రతినిధులు తర్వాత అధికారంలో ఉన్న పార్టీలో పనిచేయడం ప్రజల తీర్పును తుంగలో తొక్కినట్టేనని అన్నారు.

హైదరాబాద్ : పార్టీ ఫిరాయింపుల కేసులో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి కి స్పీకర్ క్లిన్ చిట్ ఇవ్వడం ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ స్పూర్తి ని అపహాస్యం చేసినట్టే అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. స్పీకర్ నిర్ణయం శాసన వ్యవస్థ చరిత్రలో చీకటి రోజుగా మిగతా 2లో

## నెట్ ఫ్లిక్స్ తో నా కల
# నిజం కాబోతోంది

**విజన్-2047కు అనుగుణంగా రోడ్ల అభివృద్ధికి ప్లాన్**

**రోడ్ల నిర్మాణంలో సమస్యలు లేకుండా చూడాలి...**

**ఆసుపత్రుల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలి**

- నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్ వచ్చిందంటే హాలీవుడ్ వచ్చినట్లేనని నెట్‌ఫ్లిక్స్‌ను హైదరాబాద్‌కు ఆహ్వానిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.
- ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియో కార్యాలయాన్ని హైటెక్ సిటీలో ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు.
- హైదరాబాద్ అన్ని అవకాశాలను కల్పిస్తుందని నెట్ ఫ్లిక్స్ కు మా ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని చెప్పారు.
- బాల్యం నుంచే తనకు సినిమాలపై ఆకస్తి ఉందని తన చిన్నతనం నుంచి ఇప్పటి వరకు సినిమాలో అనేక మార్పులు వచ్చాయన్నారు.
- నెట్ ఫ్లిక్స్ కు ఇది దేశంలోనే రెండో కార్యాలయం అని సీఎం చెప్పారు. మా దృష్టి హాలివుడ్ పైననే అని నేను గతం లోనే చెప్పాను
- నెట్ ఫ్లిక్స్ తో నా కల నిజం కాబోతుందన్నారు. ఫోర్త్ సిటీని నిర్మిస్తున్నాం.



నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్ వచ్చిందంటే హాలీవుడ్ వచ్చినట్లేనని నెట్‌ఫ్లిక్స్‌ను హైదరాబాద్‌కు ఆహ్వానిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియో కార్యాలయాన్ని హైటెక్ సిటీలో ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. హైదరాబాద్ అన్ని అవకాశాలను కల్పిస్తుందని నెట్ ఫ్లిక్స్ కు మా ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని చెప్పారు. బాల్యం నుంచే తనకు సినిమాలపై ఆకస్తి ఉందని తన చిన్నతనం మిగతా 2లో

## స్పీకర్ క్లీన్ చిట్ ఇవ్వడం తెలంగాణ
# ప్రజల తీర్పును కాలరాయడమే

స్పీకర్ తీర్పు ప్రజాస్వామ్యానికి విరుద్ధం
అడుగడుగునా అగౌరవం
రాష్ట్రంలోని కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యానికి అడుగడుగునా అగౌరవం ఎదురవుతోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.




రాష్ట్రంలోని కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యానికి అడుగడుగునా అగౌరవం ఎదురవుతోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి లాంటి పార్టీ ఫిరాయింపుదారులకు స్పీకర్ క్లీన్ చిట్ ఇవ్వడం తెలంగాణ ప్రజల తీర్పును కాలరాయడమేనని మండిపడ్డారు. గతంలో బీఆర్ఎస్ అనుసరించిన విధానాలు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోంది. ఒక ప్రకటనలో పేర్కొంటూ బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై ఎమ్మెల్యేగా గెలిచి, తర్వాత ముఖ్యమంత్రి సమక్షంలో కండువా మార్చుకుని, ఏకంగా కాంగ్రెస్ బీ-ఫామ్ మీద మిగతా 2లో

## స్పీకర్ తీర్పుపై హైకోర్టుకు వెళ్తాం



- పార్టీ ఫిరాయింపు అంశంలో ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై అనర్హత పిటిషన్‌ను శాసనసభ స్పీకర్ డిస్మిస్ చేయడం దారుణమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు.
- శాసనవ్యవస్థే ఫిరాయింపులను ప్రోత్సహించేలా తీర్పు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

హైదరాబాద్, : పార్టీ ఫిరాయింపు అంశంలో ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై అనర్హత పిటిషన్‌ను శాసనసభ స్పీకర్ మిగతా 2లో

## 'ఆందోళన వద్దు
# శాయశక్తులా ప్రయత్నిస్తున్నాం'

**ఆత్మనిర్భర్ అవసరం**

- గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న భారతీయులను స్వదేశానికి తరలించడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని భారత ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.
- రూ. 10 వేల కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు.



గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న భారతీయులను స్వదేశానికి తరలించడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని భారత ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. కేరళలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా రూ. 10 వేల కోట్ల మిగతా 2లో

## వ్యక్తిగత విమర్శలు చేస్తూ
# సభను పక్కదారి పట్టిస్తున్నారు

**'చరిత్రలో ఇదే తొలిసారి': లోక్‌సభలో రాహుల్ ఆగ్రహం**

- పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల రెండో విడతలో రాజకీయ సెగలు మరింతగా రాజుకున్నాయి.
- లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం సభలో తీవ్ర ఉత్కంఠకు దారితీసింది.



పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల రెండో విడతలో రాజకీయ సెగలు మరింతగా రాజుకున్నాయి. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం సభలో మిగతా 2లో

## ప్రజాసేవలో భాగస్వామ్యం..
## భగవంతుడిచ్చిన వరం !



- అభివృద్ధికి బాటలు వేద్దాం..
- సమన్వయంతో సమస్యల పరిష్కారం..
- అందరి లక్ష్యం ప్రజా శ్రేయస్సే..
- "రాజకీయాల్లోకి మనం వచ్చింది కేవలం ప్రజా సేవ కోసమే. ఐదేళ్ల తర్వాత మనం పదవి నుంచి దిగిపోయేటప్పుడు.. మన గ్రామం, మన వార్డు ఎంతో అభివృద్ధి చెందిందని ప్రజలు మనల్ని మనస్ఫూర్తిగా అభినందించాలి.

"రాజకీయాల్లోకి మనం వచ్చింది కేవలం ప్రజా సేవ కోసమే. ఐదేళ్ల తర్వాత మనం పదవి నుంచి దిగిపోయేటప్పుడు.. మిగతా 2లో

## ప్రభుత్వం ప్రజలకు
# క్షమాపణలు చెప్పాలి

- ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో సీబీఐ నోటీసులు ఇవ్వడం పట్ల జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పందించారు.
- ఈ నెల 16వ తేదీన విచారణకు హాజరుకావాలని సీబీఐ అధికారులు తెలిపారని. సీబీఐనోటీసులపై మా లీగల్ టీమ్ తో చర్చిస్తున్నట్లు చెప్పారు.
- ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు చేసిన కవిత.. 'ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో చార్జెస్ ఫ్రేమ్ చేయడానికి కూడా రౌస్ అవెన్యూ కోర్టు నిరాకరిస్తూ కేసును కొట్టేసింది.
- కేసు కొట్టేయడంతో పాటు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ను సైతం ఎంక్వయిరీ చేయాలని సైతం కోర్టు కామెంట్ చేసింది.
- ఇదంతా మీ అవగాహనలో ఉన్నది. అయితే రౌస్ అవెన్యూ కోర్టు తీర్పుపై సీబీఐ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది.
- ఈ కేసు విచారణ ఈనెల 16న ఉన్నదన్న విషయాన్నీ సీబీఐ అధికారులు స్వయంగా తెలియ చేశారు.

**సత్యం తోడుగా ఉన్నంత వరకు అంటూ ట్వీట్**

**ఇళ్లను కూల్చేసేందుకు ప్రభుత్వానికి ఎంత ధైర్యం**




ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో సీబీఐ నోటీసులు ఇవ్వడం పట్ల జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పందించారు.ఈ నెల 16వ తేదీన విచారణకు హాజరుకావాలని సీబీఐ అధికారులు తెలిపారని. సీబీఐనోటీసులపై మా లీగల్ టీమ్ తో చర్చిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు చేసిన కవిత.. 'ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో చార్జెస్ ఫ్రేమ్ చేయడానికి కూడా మిగతా 2లో

## ముస్లింలను ఓటు బ్యాంకులా చూస్తున్న కాంగ్రెస్



- కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలను ఓటు బ్యాంకులా చూస్తున్నదని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు.
- మోండా డివిజన్‌లోని ఇస్లామియా మజీద్‌లో ముస్లింలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆయన హాజరయ్యారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలను ఓటు బ్యాంకులా చూస్తున్నదని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే మిగతా 2లో

## టీటీడీ కీలక నిర్ణయం.. బాసర తరహాలో తిరుపతిలో అక్షరాభ్యాసం సౌకర్యం



వకుళమాత ఆలయం వద్ద చిన్నారులకు అక్షరాభ్యాసం 'అక్షర గోవిందం' పేరుతో కొత్త కార్యక్రమానికి శ్రీకారం బాసర ఆలయం తరహాలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభం అక్షరాభ్యాసం తర్వాత ఏడు వస్తువులతో ప్రత్యేక కిట్ పంపిణీ

## భారీ నష్టాల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం భారీ నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ఉదయం 9:33 సమయానికి నిఫ్టీ 255 పాయింట్లు తగ్గి 23,606 వద్దకు, సెన్సెక్స్ 809 పాయింట్లు దిగజారి 76,045 వద్దకు చేరాయి. అమెరికా డాలర్ ఇండెక్స్ 99.51, బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర 100.92 డాలర్లు, యూఎస్ 10 ఏళ్ల బాండ్ ఈర్హు 4.23 శాతానికి చేరాయి. గత సెషన్లో యూఎస్ ఎస్‌డపీ 0.08 శాతం పడిపోగా, నాస్డాక్ 0.08 శాతం పెరిగింది.

## జన సైనికులకు,వీర మహిళలకు జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు.



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, మార్చి 13:** జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ కార్యాలయం (5వ ఫేస్ కెపిహెచ్‌బి కూకట్‌పల్లి) నందు తెలంగాణ రాష్ట్ర నాయకుల సమక్షంలో పార్టీ జెండా ఆవిష్కరణ 14.03.2026 (శనివారం) ఉదయం 10 గంటలకు పార్టీ జెండా ఆవిష్కరణ కలదు కావున జనసైనికులు,వీర మహిళలు సకాలం లో విచ్చేసి అవిర్భావ పండుగను జయప్రదం చేయవలసింది గా కోరారు.

## ఎల్‌పీజీ కొరత.. ఖాళీ సిలిండర్లతో గోడౌన్ వద్ద ప్రజల బారులు




దేశవ్యాప్తంగా ఎల్‌పీజీ కొరత వినియోగదారులను ఆందోళనకు గురిచేస్తోంది. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరులో వంటగ్యాస్ కోసం ఖాళీ సిలిండర్లతో గోడౌన్ వద్ద ప్రజలు బారులు తీరారుల

## పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ చెప్పిన కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు




**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, మార్చి 13:** రేపటి నుండి ప్రారంభమయ్యే 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న ప్రతి విద్యార్థినీ, విద్యార్థులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. మీరు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి మంచి ప్రతిభ కనబరిచి విజయాన్ని సాధించాలని ఆకాంక్షిస్తున్నాను. మీ కృషి, పట్టుదల మీకు ఉత్తమ ఫలితాలను తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ...లి ఆల్ ది బెస్ట్

## కొత్త చరిత్ర సృష్టించినథర్మల్ విద్యుత్ ఉత్పత్తి




**నిజం న్యూస్ అమరావతి అమరావతి మార్చి 13:** రికార్డు స్థాయిలో ఒక్కరోజే 6160 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పత్తితో కొత్త చరిత్ర సృష్టించిన ఆంధ్రప్రదేశ్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ (ఏపీ+జెన్‌కో)కు సీఎం అభినందనలు. కూటమి ప్రభుత్వ 20 నెలల పాలనలో విద్యుత్ రంగం పుంజుకుని వెలుగులు జిమ్ముతోంది అనేందుకు ఈ ఘనత సాక్ష్యం. జెన్కో ప్రాజెక్టుల గరిష్ట సామర్థ్యం 6610 మెగావాట్లు కాగా....ఈ నెల 11వ తేదీన 6160 మెగావాట్ల ఉత్పత్తితో 93.19 శాతం ఉత్పత్తిని చేరుకోవడం గొప్ప విషయం. ఈ ఘనత సాధించడంలో భాగస్వాములైన జెన్ కో ప్లాంట్ల కార్మికులకు, ఉద్యోగులకు, ఉన్నతాధికారులకు, శాఖా మంత్రికి శుభాకాంక్షలు. విద్యుత్ రంగంలో రానున్న రోజుల్లో సాధించే అద్భుత విజయాలతో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుంది.

## భరత్ నగర్ లో సిరి ధాన్యాలతో చద్దన్నం షాప్‌ను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రారంభించారు



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, మార్చి 13:** ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిరి ధాన్యాలు (మిల్లెట్స్) మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా జీవన శైలి వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. సమాజంలో ఆరోగ్యకరమైన ఆహారం పట్ల అవగాహన పెంచడం చాలా అవసరం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్ , బాబురావు, సతీష్ గౌడ్, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.అలాగే డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, ప్రభాకర్ గౌడ్ , హరినాథ్ హాజరయ్యారు.

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా..అమీర్‌పేట్‌లో చేనేత వస్త్ర ప్రదర్శన ప్రారంభం

### ఈ ప్రదర్శన ఈనెల 17వ తేదీ వరకు..



**నిజం న్యూస్ హైదరాబాద్, మార్చి13:** భారతీయ చేనేత కళా వైభవాన్ని చాటి చెప్తూ అమీర్‌పేట్‌లోని కమ్మ సంఘంలో నిర్వహిస్తున్న 'ప్రత్యేక చేనేత మార్కెటింగ్ ఈవెంట్ - 2026'ను వ్యవసాయ, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ ప్రదర్శన ఈనెల 17వ తేదీ వరకు జరగనుంది. ఈ ఉత్సవంలో దేశంలోని వివిధ రాష్ట్రాల అద్భుతమైన చేనేత వస్త్రాలు కొలువుదీరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశపు చేనేత వారసత్వాన్ని ప్రోత్సహించడానికి, సంరక్షించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కళాకారులు తమ వృత్తిలో సరికొత్త ఆవిష్కరణలను, సుస్థిర పద్ధతులను అవలంబించాలని కోరారు. సంప్రదాయ కళాత్మకతను వేడుకగా జరుపుకోవడంలో, దేశవ్యాప్తంగా ఉన్న చేనేత వర్గాలకు సాధికారత కల్పించడంలో ఈ వేడుక కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా చేనేత అభివృద్ధి కమిషనర్ డాక్టర్ ఎస్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఈ ఉత్సవం దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన చేనేత కార్మికులను, హస్తకళాకారులను ఒకే వేదికపైకి తీసుకువచ్చింది. దేశం సుసంపన్నమైన నేత వారసత్వాన్ని ప్రతిబింబించే అద్భుతమైన చీరలను ఇక్కడ ప్రదర్శిస్తున్నారు. ఈ ఉత్సవంలో ఉత్తరప్రదేశ్ బనారసి చీరలు, ఆంధ్రప్రదేశ్ కలంకారి, కాటన్ బుట్టా చీరలు, గుజరాత్ పటోలా చీరలు, మధ్యప్రదేశ్ చందేరి చీరలు, మహారాష్ట్ర పైథాని చీరలు, తెలంగాణ పోచంపల్లి ఇక్కత్, గొల్లభామ చీరలు కలవు. ఈ వేడుక సందర్శకులను నేరుగా నేత కార్మికులతో అనుసంధానించడమే కాకుండా, పర్యావరణహిత ఫ్యాషన్‌ను ప్రోత్సహిస్తూ భారతీయ వస్త్ర సంప్రదాయాలపై గౌరవాన్ని పెంచుతోంది. ఈ ప్రదర్శన ప్రతిరోజూ ఉదయం 10:30 నుంచి రాత్రి 9:00 గంటల వరకు తెరిచి ఉంటుంది. అందరికీ ప్రవేశం ఉచితం.

## జర్నలిస్ట్ మిత్రులకు ఉగాది పురస్కారాలు



ప్రభుత్వ పరిశీలనలో జర్నలిస్ట్ పెన్షన్ స్కీమ్

జర్నలిస్ట్ లకు త్వరలో శుభవార్త చెప్తాం

ఏపీఎంపీఏ నేతలతో సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

**నిజం న్యూస్ అమరావతి, మార్చి 13:** జర్నలిస్ట్ మిత్రులకు ఉగాది పురస్కారాలు ఇవ్వనున్నట్లు రాష్ట్ర సమాచార సంబంధాల శాఖ కొలుసు పార్థసారథి చెప్పారు. జర్నలిస్టుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, త్వరలో జర్నలిస్టుల సంక్షేమానికి పలు పథకాలను ప్రభుత్వం ప్రకటిస్తుందని కొలుసు పార్ధ సారధి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ నాయకులు శుక్రవారం మంత్రిని మీడియా సెంటర్ లో కలిసి జర్నలిస్టుల పలు సమస్యలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ త్వరలోనే తీపి కబురు అందిస్తామని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ యాదవ్ తో పేర్కొన్నారు. రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సిందిగా మంత్రి ని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్యాబినెట్ లో జర్నలిస్టుల సమస్యలపై చర్చించామని త్వరలోనే వారికి శుభవార్త చెబుతామని తెలిపారు. జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం అవార్డుల పంపిణీ తో పాటు ప్రమాద బీమా సౌకర్యం, 20 లక్షలకు హెల్త్ కార్డుల పరిమితి పెంచడంతో పాటు పలు జర్నలిస్ట్ సంక్షేమ కార్యక్రమాలపై త్వరలోనే ఇది విధానము ప్రకటిస్తామని పేర్కొన్నారు. మంత్రిని కలిసిన వారిలో ఏ.పి.ఎం.పి. ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇస్కా రాజేష్ బాబు, రాష్ట్ర కార్యదర్శి పసుపులేటి చైతన్య, విజయవాడ నగర అధ్యక్షులు టి అనిల్ కుమార్, జనరల్ సెక్రెటరీ జి శ్రీనివాసరావుతో పాటు పలువురు జర్నలిస్టులు ఉన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజక వర్గ మాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్...



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, మార్చి 13:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాంధీనగర్ లోని (రాయల్ ప్యాలెస్ లో ) శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ వేడుకల్లో భాగంగా ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజక వర్గ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై విందులో పాల్గొన్నారు.... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారు భేధాలు మరచి, ప్రేమను పంచి సోదరభావాన్ని పెంపొందించిమత సామరస్యం, ఐక్యత, ఆనందాన్నిఆధ్యాత్మికను అందించే పవిత్ర మాసంలోజరిగే ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరలతో కలిసి పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.. అదేవిధంగా జగద్గిరిగుట్ట లోని ( శ్రీనివాస్ నగర్ లో) సయ్యద్ రషీద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో సైతం మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు...అదేవిధంగా మైనార్టీ సోదరులందరికీ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు... అనంతరం మైనారిటీ సోదరులతో కలిసి ప్రార్ధన చేసి ఉపవాస దీక్ష విరమణ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గారు, నక్క ప్రభాకర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్లిం మైనార్టీ సోదరులు పాల్గొన్నారు...

## "ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల" తో ఉపాధి పొందుతున్న మహిళలు



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, మార్చి 13:** రాష్ట్రవ్యాప్తంగా ూఎ+ మహిళలతో 222 క్యాంటీన్ల నిర్వహణ ప్రజలకు అందుబాటులో నాణ్యమైన ఇంటి భోజనం ప్రతి క్యాంటీన్ కు నెలకు సుమారు రూ.72,000 వరకు లబ్ది ప్రతి యూనిట్ లో 4 నుంచి 5 మంది మహిళలకు స్థిర ఉపాధి "ఇందిరా మహిళా శక్తి బజార్" మహిళల ప్రతిభకు మార్కెట్ వేదిక ూఎ+ మహిళల ఉత్పత్తులకు ప్రత్యేక మార్కెట్ హైదరాబాద్‌లో 106 దుకాణాలతో విక్రయ వేదిక మధ్యవర్తులు లేకుండా మహిళలకు మెరుగైన ఆదాయం మేళాలు, ఎగ్జిబిషన్ల ద్వారా వ్యాపార ప్రోత్సాహం ఇప్పటివరకు రూ.7.20 కోట్ల అమ్మకాలు మహిళా సాధికారిత - ప్రజాపాలన - మన కాంగ్రెస్ - మన ప్రభుత్వం

## రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు ఈద్ క తోఫా కానుకను అందజేసిన బండి రమేష్







**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, మార్చి 13:** ముస్లిం మైనార్టీల పట్ల సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈద్ కా తోఫా కానుకను శుక్రవారం మోతీనగర్ బబ్బుగూడలోని ముస్లిం మహిళలకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ వారికి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతియుత వాతావరణంలో ప్రజల అందరితో కలిసి రంజాన్ ఉత్సవాన్ని జరుపుకుంటున్న ముస్లిం సోదరులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో గోపిశెట్టి రాఘవేందర్, మజీద్ కమిటీ సభ్యులు, ఇమ్రాన్, ఇస్మాయిల్, సలీం, నయీం, బకరం బుచ్చయ్య, సుదాకర్ రెడ్డి, సలీం, రాజేష్, శ్రీను, ఇర్ఫాన్, వసీం, గోపాల్ చౌదరి, కమ్మర్ ఉద్దీన్, ఆనంద్ రెడ్డి, కోటిరెడ్డి, గోపాల్ చౌదరి వెంకటేష్ గౌడ్, షకీర్, రంగప్ప, కురువ రాజు, ప్రసాద్, శివ, సాథ్విక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్ర రక్త కణాలు పెరగాలంటే టాబ్లెట్లే కాదు.. ఈ నాచురల్ ఫుడ్స్ కూడా ట్రై చేయండి..!



మన శరీరంలో రక్తప్రసరణ సజావుగా కొనసాగాలంటే ఎర్ర రక్త కణాలు బాగా పని చేయాలి. ఇవి ఆక్సిజన్‌ను శరీరంలోని అన్ని భాగాలకు సరఫరా చేస్తాయి. అయితే కొన్ని పోషకాలు తక్కువైతే ఈ కణాల ఉత్పత్తి తక్కువవుతుంది. ఈ పరిస్థితిని అనేమియా అంటారు. నీరసం, గుండె దడ, బలహీనంగా ఉండటం అనేమియా వచ్చినప్పుడు కనిపిస్తాయి. ఇది ఐరన్ తక్కువగా ఉండటం వల్ల వస్తుంది. దీన్ని తగ్గించాలంటే పోషకాలున్న మంచి ఆహారం తీసుకోవాలి శరీరానికి హిమోగ్లోబిన్ తయారవ్వడానికి ఐరన్ చాలా అవసరం. ఇది తక్కువగా ఉంటే ఎర్ర రక్త కణాలు తక్కువగా తయారవుతాయి. ఆరోగ్యంగా ఉండాలంటే ఐరన్ ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలి. సహజంగా లభించే కొన్ని ఐరన్ కలిగిన ఆహారాలు తోటకూర, పొన్నగంటి కూర, గోంగూర వంటి ఆకుకూరలు, మటన్, లివర్ వంటి మాంసాహార పదార్థాలు, శెనగలు, మినపప్పు, బీన్స్ లాంటి పప్పులు, ఖర్జూరం, ఎండు ద్రాక్ష వంటి డ్రై ఫ్రూట్స్. ఈ పదార్థాలను రోజూ ఆహారంలో చేర్చుకోవడం వల్ల రక్తహీనతకు మంచి పరిష్కారం లభిస్తుంది. అంతేకాకుండా నిమ్మకాయ, ముసంబి, ఉసిరికాయ లాంటి పండ్లలో ఉండే విటమిన్ సి సహాయంతో ఐరన్ శరీరంలో వేగంగా గ్రహించబడుతుంది. ఫోలేట్ కూడా మన శరీరానికి చాలా అవసరం. ఇది బి గ్రూప్ విటమిన్లలో ఒకటి. కొత్త ఎర్ర రక్త కణాలు తయారవ్వడానికి ఇది సహాయపడుతుంది. శరీరంలో ఫోలేట్ సరైన స్థాయిలో లేకపోతే రక్తహీనత వచ్చే అవకాశం ఉంది. బీట్ రూట్, పాలకూర, అరటికాయ, బఠాణీలు, పప్పులు, డ్రైఫ్రూట్స్ వంటి ఆహార పదార్థాలలో ఫోలేట్ ఎక్కువగా లభిస్తుంది. ఒకవేళ మీ శరీరంలో ఫోలేట్ తక్కువగా ఉంటే.. వైద్యుల సూచన మేరకు ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్లు కూడా తీసుకోవచ్చు. ఇది రక్తంలో హిమోగ్లోబిన్ పెరగడానికి సహాయపడుతుంది. విటమిన్ బి12 ఎర్ర రక్త కణాలు ఎదగడానికి చాలా అవసరం. ఇది శరీరంలోని కణాలు సక్రమంగా పనిచేయడానికి కూడా తోడ్పడుతుంది. ఒకవేళ శరీరంలో బి12 తక్కువగా ఉంటే రక్తహీనత ఏర్పడటమే కాకుండా మెదడు పనితీరు కూడా దెబ్బతింటుంది. ఈ విటమిన్‌ను పొందడానికి గుడ్లు, పాల పదార్థాలు, చేపలు, చికెన్ వంటి ఆహారాలు తీసుకోవాలి. మాంసాహారం తీసుకోని వారికి బి12 లోపం వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది.. కాబట్టి వారు డాక్టర్ సలహా మేరకు బి12 సప్లిమెంట్స్ తీసుకోవడం మంచిది. ఆకుకూరలు, పచ్చని కూరగాయలు, బీన్స్ లాంటివి తినడం వల్ల శరీరానికి కావలసిన ఐరన్, ఫోలేట్, బి12 వంటి పోషకాలు అందుతాయి. వీటిలో ఉండే విటమిన్లు, ఖనిజాలు శరీరాన్ని బలంగా ఉంచుతాయి. దీంతో ఎర్ర రక్త కణాలు సహజంగా పెరుగుతాయి. రక్తహీనత అనేది చిన్న సమస్య కాదని గుర్తుపెట్టుకోవాలి. ఇది గుండె, మెదడు, మిగతా శరీర భాగాల పని తీరు మీద ఎఫెక్ట్ చూపిస్తుంది. ఆరోగ్యంగా ఉండాలంటే మంచి ఫుడ్ తీసుకోవాలి. ఐరన్, ఫోలేట్, బి12 లాంటి పోషకాలున్న తిండి తింటూ ఎర్ర రక్త కణాల సంఖ్యను నాచురల్‌గా పెంచుకోవచ్చు.

# 2025 లో కూడా ఆమెనే బోణి కొట్టబోతోందా?

2024 లో కూడా ఆమెనే బోణి కొట్టబోతోందా?

రస్తుతం ఇండియాలోనే నెంబర్ వన్ హీరోయిన్ గా దూసుకుపోతున్న దీపికా పదుకొనే ఒక్కో సినిమాకి 15 కోట్ల పైనే రెమ్యునరేషన్ తీసుకుంటోంది. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొనే గురించి తెలిసిందే. ప్రస్తుతం బాలీవుడ్ లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్న ఈ ముద్దుగుమ్మ త్వరలోనే ప్రభాస్ 'కల్కి' సినిమాతో టాలీవుడ్ కి హీరోయిన్ గా ఎంట్రీ ఇవ్వబోతోంది. ఇక ఈ ఏడాది బాలీవుడ్ లో రెండు భారీ హిట్స్ కూడా అందుకుంది. ప్రస్తుతం ఇండియాలోనే నెంబర్ వన్ హీరోయిన్ గా దూసుకుపోతున్న దీపికా పదుకొనే ఒక్కో సినిమాకి 15 కోట్ల పైనే రెమ్యునరేషన్ తీసుకుంటోంది. ఇండియాలో ఈ రేంజ్ రెమ్యునేషన్ తీసుకుంటున్న ఏకైక హీరోయిన్ కూడా ఈమెనే కావడం విశేషం. ఇక 2023లో దీపిక షారుక్ ఖాన్ సరసన పఠాన్, జవాన్ వంటి సినిమాల్లో నటించి బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకుంది. వీటిలో పఠాన్ 2023 జనవరి 25న విడుదలైంది. ఈ ఇయర్ బాలీవుడ్ లో ఫస్ట్ సక్సెస్ అందుకున్న సినిమా ఇదే. దాంతో 2023లో మొదటి బ్లాక్ బస్టర్ అందుకున్న హీరోయిన్ అనిపించుకుంది దీపికా పదుకొనే. – హీరో షాకింగ్ ట్రాన్సపర్మేషన్ సర్ ప్రైజింగ్ ! అయితే 2024 లో కూడా దీపిక ఇదే రిపీట్ చేయబోతోంది. 2024 ఆరంభంలో దీపికా పదుకొనే నటించిన సినిమానే బాక్స్ ఆఫీస్ వద్ద బోణి కొట్టబోతోంది.



2024 జనవరిలో బాక్సాఫీస్ వద్ద పలు సినిమాలు రిలీజ్ కాబోతున్నాయి. వీటిలో బాలీవుడ్ నుంచి కొత్త ఏడాదిలో విడుదలవుతున్న మొదటి సినిమా 'ఫైటర్'. హృతిక్ రోషన్ హీరోగా నటిస్తున్న ఈ సినిమా రిపబ్లిక్ డే కానుకగా జనవరి 25న విడుదల కానుంది. ఈ సినిమాలో దీపిక పదుకొనే ఫిమేల్ లీడ్ గా నటిస్తోంది. – చిత్తూరు బ్యూటీ సత్తా చాటేనా? ఈ ఏడాది రిపబ్లిక్ డే కి 'పఠాన్' తో సక్సెస్ అందుకున్న దీపిక వచ్చే ఏడాది అదే రిపబ్లిక్ డే రోజున 'ఫైటర్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అందులో షారుక్ ఖాన్ హీరో అయితే ఇందులో హృతిక్ రోషన్ హీరో. అయితే రెండు సినిమాల్లో డైరెక్టర్ సిద్ధార్థ్ ఆనంద్, హీరోయిన్ దీపికా పదుకొనే మాత్రం కామన్. కాగా ఫైటర్ మూవీ నుంచి ఇప్పటికే రిలీజ్ అయిన టీజర్, సాంగ్స్ మంచి రెస్పాన్స్ అందుకున్నాయి. ఈ మూవీ ప్రమోషనల్ కంటెంట్ చూస్తుంటే మళ్లీ కొత్త ఏడాదిలో బాలీవుడ్ నుంచి తొలి హిట్ దీపిక పదుకొనే ఖాతాలోనే పడేట్లు కనిపిస్తోంది. ఇక ఈ సినిమాలో దీపిక ఎయిర్ ఫోర్స్ ఈ చెందిన వార్ పైలట్ గా కనిపించనుంది. సినిమాలో ఓ వైపు గ్లామర్ వలకబోస్తూనే మరోవైపు సోల్జర్ గా భారీ విన్యాసాలు చేయబోతుంది. ఫైటర్ కూడా సక్సెస్ అయితే బాలీవుడ్ లో వరుసగా రెండేళ్లు ఈ హీరోయిన్ దే హవా అని చెప్పొచ్చు.

### ఆషిఖి 3'లో 'యానిమల్'

# బ్యూటీ జాక్ పాట్



ఇంతలోనే ఇప్పుడు ట్రిప్తీకి మరో అద్భుతమైన అవకాశం దక్కింది. బ్లాక్ బస్టర్ ఫ్రాంఛైజీ ఆషిఖిలో తదుపరి భాగంలో నటించే అవకాశం తనను వెతుక్కుంటూ వచ్చింది. సందీప్ వంగా 'యానిమల్' విడుదలకు ముందు ట్రిప్తి డిమ్రీ ఎవరో ఎవరికీ తెలీదు. అంతగా పాపులర్ నటి కానే కాదు. భారతీయ %ఋ% స్పేస్‌లో తెలిసిన నటి మాత్రమే. కానీ రణబీర్ కపూర్ నటించిన యానిమల్ చిత్రం విడుదలైన తర్వాత ఈ బ్యూటీ మాస్‌లో ప్రజాదరణ పొందడమే కాకుండా కొత్త జాతీయ క్రష్‌గా మారింది. యానిమల్ లో జోయాగా ట్రిప్తీ నటనకు మంచి పేరొచ్చింది. ట్రిప్తీకి రక్తి కట్టించే సన్నివేశాలలో రణబీర్‌తో నటించే అవకాశం వచ్చింది. – హీరో షాకింగ్ ట్రాన్సపర్మేషన్ సర్ ప్రైజింగ్ ! ఓవర్ నైట్‌లో సీన్ అంతా మారిపోయింది. ట్రిప్తి దిమ్రీ ఇప్పుడు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ల జాబితాలో చేరిపోయింది. సందీప్ వంగానే తెరకెక్కించే తదుపరి చిత్రం స్పిరిట్ లో ఏకంగా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సరసన అవకాశం దక్కించుకుందని కూడా టాక్ వినిపిస్తోంది. వరుసగా అగ్ర హీరోల సరసన అవకాశాలొస్తున్నాయి. టాలీవుడ్ ఇప్పటికే ఈ భామకు గ్రాండ్ వెల్ కం చెప్పేస్తోందని గుసగుస వినిపిస్తోంది. ఇంతలోనే ఇప్పుడు ట్రిప్తీకి మరో అద్భుతమైన అవకాశం దక్కింది. బ్లాక్ బస్టర్ ఫ్రాంఛైజీ ఆషిఖిలో తదుపరి భాగంలో నటించే అవకాశం తనను వెతుక్కుంటూ వచ్చింది. ఆషిఖి 3లో కార్తిక్ ఆర్యన్ సరసన ట్రిప్తీ డిమ్రీ సంతకం చేసిందనేది తాజా సమాచారం. ఇది 2024లో మోస్ట్ అవైటెడ్ రొమాంటిక్ డ్రామా కానుంది. ఈ చిత్రానికి అనురాగ్ బసు దర్శకత్వం వహించనున్నారు. ఆషికీ ఫ్రాంచైజీ మూడవ చిత్రంలో కథానాయిక కోసం చాలా కాలం నుండి అన్వేషణ కొనసాగుతోంది. పలువురు భామలు నటిస్తారని ప్రచారం కూడా సాగింది. కానీ చివరకు ట్రిప్తీ ఎంపికతో సెర్చ్ ముగిసింది. నిజంగానే ఈ సినిమా ట్రిప్తీ కెరీర్‌లో మైలురాయిగా నిలిచిపోతుందని ఆషిఖి ఫ్రాంఛైజీ ఫ్యాన్స్ భావిస్తున్నారు. – చిత్తూరు బ్యూటీ సత్తా చాటేనా? ఆషిఖి మొదటి చిత్రం 1990లో విడుదలైంది. ఇందులో ఇద్దరు కొత్తవారు నటించారు. ఆ ఇద్దరూ ఓవర్ నైట్ సెన్సేషన్స్ గా మారారు. రాహుల్ రాయ్ – అను అగర్వాల్ జంటకు మంచి పేరొచ్చింది. ఈ సినిమా ఊహించని మ్యూజికల్ హిట్‌గా నిలిచింది. రెండవ చిత్రం ఆషిఖి 2 చాలా సంవత్సరాల తర్వాత 2013లో వచ్చింది. ఇందులో ఆదిత్య రాయ్ కపూర్ -శ్రద్ధా కపూర్ జంటగా నటించారు. మోహిత్ సూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రం మ్యూజికల్ హిట్‌గా నిలిచింది. ఇందులో నటించిన ఆదిత్య, శ్రద్ధా ఇద్దరి లైఫ్ మారిపోయింది. ముఖ్యంగా శ్రద్ధా కపూర్ కెరీర్ ఒక్క సారిగా టేకాఫ్ తీసుకుంది. అనంతరం స్టార్ హీరోయిన్ గా ఎదిగింది. ఆషికీ 3తో ఇప్పుడు ట్రిప్తీ కెరీర్ కూడా అమాంతం మారిపోనుందని అభిమానులు భావిస్తున్నారు. కార్తీక్– ట్రిప్తీ మధ్య కెమిస్ట్రీని చూడటం ఆసక్తికరంగా ఉంటుందని అభిమానులు అంచనా వేస్తున్నారు. పెద్ద తెరపై చెలరేగి రొమాంటిక్ సీన్స్ లో నటించగలిగే ట్రిప్తీ, లవ్ మేకింగ్ సీన్లలో జీవిస్తుందని కూడా యూత్ ఊహిస్తున్నారు. ట్రిప్తీ చేరికతో ఇప్పుడు ఆషిఖి 3 కి కూడా ఊపొచ్చిందని భావిస్తున్నారు.

## సంక్రాంతి 'టికెట్' ట్విస్ట్.. పరిస్థితి ఎలా ఉండబోతోంది?




రాబోయే 2026 సంక్రాంతి బాక్సాఫీస్ రేస్ నెవ్వర్ బిఫోర్ అనేలా ఉండనున్నట్లు అర్థమవుతోంది. ఒకవైపు ప్రభాస్, చిరంజీవి వంటి అగ్ర హీరోలు, మరోవైపు రవితేజ, శర్వానంద్, నవీన్ పోలిశెట్టి వంటి మిడ్ రేంజ్ హీరోలు బరిలో దిగుతున్నారు. అయితే ఈసారి పోటీ కేవలం కంటెంట్ పరంగానే కాదు, టికెట్ రేట్ల విషయంలోనూ ఆసక్తికరంగా మారింది. పెద్ద సినిమాలు టికెట్ హైక్స్ కోసం చూస్తుంటే, చిన్న హీరోలు మాత్రం రెగ్యులర్ ప్రైజులకే మొగ్గు చూపుతున్నారు. ఇదే ఇప్పుడు పెద్ద సినిమాలకు అసలైన షాక్ ఇచ్చేలా ఉంది. మొత్తం అందరికి ఇచ్చి పడేసాడు ... 'ధురంధర్' డైరెక్టర్ స్ట్రాంగ్ కౌంటర్! ప్రభాస్ నటిస్తున్న 'ది రాజా సాబ్', చిరంజీవి 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్రాలు భారీ బడ్జెట్ తో తెరకెక్కినవి. కాబట్టి ఈ సినిమాలకు టికెట్ రేట్ల పెంపు అనేది అవసరమే. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల నుంచి వీరు స్పెషల్ పర్మిషన్లు, రేట్ల పెంపు కోరుకుంటున్నారు. సంక్రాంతి సీజన్ కాబట్టి ఫ్యాన్స్ ఎంత రేటైనా పెట్టి చూస్తారు అనేది నిర్మాతల నమ్మకం. కానీ సామాన్య ప్రేక్షకుల పరిస్థితి వేరు. ఇక్కడే అసలు ట్విస్ట్ ఉంది. రవితేజ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి', శర్వానంద్ 'నారీ నారీ నడుమ మురారి', నవీన్ పోలిశెట్టి 'అనగనగా ఒక రాజు' చిత్రాలు రెగ్యులర్ టికెట్ రేట్లకే వెళ్లాలని నిర?యించుకున్నట్లు టాక్ వస్తోంది. సంక్రాంతికి ఫ్యామిలీ ఆడియెన్స్ సినిమాలకు వెళ్లడం ఆనవాయితీ. ఐదుగురు కలిసి సినిమాకు వెళ్లాలంటే, టికెట్ రేట్లు తక్కువగా ఉండటమే సేఫ్. ఈ సింపుల్ లాజిక్ ని పట్టుకునే ఈ ముగ్గురు హీరోలు సేఫ్ గేమ్ ఆడుతున్నారు. మరణశిక్షకు కూడా రెడీగానే ఉన్నా: శివాజీ పెద్ద సినిమాలకు రేట్లు పెంచితే, ఆ భారం సామాన్యుడి జేబు మీద పడుతుంది. అదే సమయంలో పక్కన తక్కువ రేటుకే మంచి ఎంటర్టైన్మెంట్ దొరుకుతుందంటే ఆడియెన్స్ అటువైపే మళ్లే ఛాన్స్ ఎక్కువ. ముఖ్యంగా శర్వా, నవీన్, రవితేజ సినిమాలు అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్టైనర్లు కాబట్టి, మధ్యతరగతి ఫ్యామిలీస్ కి ఇవే ఫస్ట్ ఛాయిస్ అయ్యే అవకాశం ఉంది. ఒకవేళ పెద్ద సినిమాలకు ఏమాత్రం మిక్స్ టాక్ వచ్చినా, ఆ ప్రభావం టికెట్ రేట్ల వల్ల రెట్టింపు అవుతుంది. అదే టైమ్ లో చిన్న సినిమాలకు గనక పాజిటివ్ టాక్, మంచి మౌత్ టాక్ వస్తే మాత్రం, తక్కువ టికెట్ రేటు అనే అస్త్రంతో అవి బాక్సాఫీస్ ను కొల్లగొట్టేస్తాయి. గతంలో కూడా ఇలాంటి స్ట్రాటజీతో చిన్న సినిమాలు సంక్రాంతి విన్నర్లుగా నిలిచిన చరిత్ర ఉంది. ఏదేమైనా స్టార్ హీరోలు ఓపెనింగ్స్, హైక్స్ మీద ఆధారపడితే.. యంగ్ హీరోలు మాత్రం అందుబాటు ధరలు, కంటెంట్ మీద నమ్మకం పెట్టుకున్నారు. టికెట్ రేటు తగ్గించి సామాన్యుడికి దగ్గరవ్వాలనే ఈ స్ట్రాటజీ వర్కవుట్ అయితే మాత్రం, సంక్రాంతికి అసలైన విన్నర్లు వీళ్ళే అవుతారు. మరి ఈ టికెట్ వార్ లో చివరికి ఎవరు గెలుస్తారో చూడాలి.

# నోరా అలా నోరూరించొద్దు ప్లీజ్!



బాలీవుడ్ ఐటం బాంబ్ నోరా పటేహీ టెంప్టింగ్ ఎలివేషన్ల గురించి చెప్పాల్సిన పనిలేదు బాలీవుడ్ ఐటం బాంబ్ నోరా పటేహీ టెంప్టింగ్ ఎలివేషన్ల గురించి చెప్పాల్సిన పనిలేదు. స్టైలిష్ ఎంపికలతో పాటు...అంతే హాట్ గానూ సోషల్ మీడియాని వెడెక్కించడంలో చొరవ తీసుకుంటుంది. ఫ్యాషన్ ఎంపికల్లో ఎప్పటికప్పుడు ప్రత్యేకతని చాటుతుంది. తాజాగా మరోసారి స్టైల్ కా బాప్ అనిపించే ఫోటోతో నెటి జనుల ముందుకొచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా డిజైన్డ్ దుస్తుల్లో అమ్మడి మురిపాలు చూస్తుంటే? ఖంగు తినాల్సిందే. నోరా న్యూ లుక్ కుర్ర కారుని అలా నోరురూస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు. నోరా పింక్ వన్–పీస్ డ్రెస్ పై డెనిమ్ జాకెట్‌ను ధరించి వెనుక భాగంలో క్రాక్ అని స్టిక్చింగ్ చేసి ఉంది. అమ్మడి ముక్కుకు సన్నని పుడక..చెవిపోగులు -బ్లాక్ బెల్ట్‌తో స్టైలిష్ గా ముస్తాబైంది. చేతికి ఎంపిక చేసుకున్న యాక్సరసీస్ ప్రతీది నోరాని మరింత అందంగా తీర్చిదిద్దాయి. ఇక అమ్మడి కిల్లర్ లుక్ అయితా ఖల్లాసే. ఆ రేంజ్ లుక్ తో కుర్రాళ్లని ఆకర్షిస్తుంది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. – సలార్ : వీక్ డేస్ లో బెనిఫిట్ షోలు ఏంటో? హౌస్ ఫుల్ ఏంటో? అమ్మడి ఫాలోవర్లు నోరా లుకింగ్ స్టైల్ గురించే ఆసక్తికర కామెంట్లు పోస్ట్ చేస్తున్నారు. ఇక నోరా పటేహీ అత్యుత్తమ డ్యాన్స్ మూవ్‌లను గురించి చెప్పాల్సిన పనిలేదు. దిల్బార్.. ఓ సాకి సాకీ, గర్మీ – నాచ్ మేరీ రాణి వంటి హిట్ పాటలతో బాలీవుడ్ లో ఓ ట్రెండ్ సృష్టించింది. అమ్మడికి నెట్టింట అసాధారణమైన ఫాలోయిం గ్ ఉంది. 33 మిలియన్లకు పైగా ఫాలోవర్లని కలిగి ఉంది. ప్రస్తుతం నోరా ఫతేహి స్పోర్ట్స్ యాక్షన్ చిత్రం క్రాక్ లో నటిస్తోంది. ఇటీవలే ఆ సినిమా షూటింగ్ పూర్తి చేసింది. ఇందులో విద్యుత్ జమ్‌వాల్.. జాక్వెలిన్ ఫెర్నాండెజ్ – అర్జున్ రాంపాల్ నటిస్తున్నారు. ఆదిత్య దత్ దర్శకత్వం వహిస్తున్నారు. వచ్చే ఏడాది సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ఇంత బోల్డ్ గా మాట్లాడొద్దు శ్రీలీల...!



మహేష్ బాబు కు జోడీగా గుంటూరు కారం సినిమాలో నటించే అవకాశం సొంతం చేసుకుంది. టాలీవుడ్ ప్రేక్షకులకు కొత్త 'పెళ్లి సందడి' సినిమాతో పరిచయం అయిన ముద్దుగుమ్మ శ్రీలీల. మొదటి సినిమా డిజాస్టర్ అయినా కూడా లక్కీగా టాలీవుడ్ లో మంచి ఆఫర్లు దక్కాయి. ధమాకా భారీ విజయాన్ని సొంతం చేసుకోవడం వల్ల శ్రీలీల ఒకే సారి డజను సినిమా ఆఫర్లను సొంతం చేసుకుంది. మహేష్ బాబు కు జోడీగా గుంటూరు కారం సినిమాలో నటించే అవకాశం సొంతం చేసుకుంది. ఆ మధ్య బ్యాక్ టు బ్యాక్ ఫ్లాప్స్ పడటంతో స్లో అయిన శ్రీలీల మళ్లీ స్పీడ్ పెంచింది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధం అవుతుంది. ప్రస్తుతం ఈమె చేతిలో నాలుగు అయిదు సినిమాలు ఉన్నాయట.కేవలం తెలుగు లో మాత్రమే కాకుండా తమిళంలో కూడా ఈ అమ్మడు సినిమాలు చేస్తుంది. కన్నడంలో ఈ అమ్మడికి పెద్ద హీరోలకు జోడీగా నటించే అవకాశాలు వస్తున్నాయని సమాచారం అందుతోంది. మొత్తానికి శ్రీలీల బిజీ బిజీగా ఉంది. తాజాగా ఈ అమ్మడు ఒక చిట్ చాట్ లో ఆసక్తికర విషయాలను వెల్లడించి అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. కెరీర్ లో ఇంతగా సక్సెస్ అవ్వడానికి కారణం ఏంటి, మీరు పాటించే ప్రణాళికలు ఏంటి అన్నట్టుగా ప్రశ్నించిన సమయంలో అలాంటివి ఏమీ లేవు అన్నది. భవిష్యత్తు గురించి పెద్ద పెద్ద ప్రణాళికలు వేసుకుంటూ, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తు ని ప్లాన్ చేయడం అనేది నాకు తలకు మించిన భారం. అందుకే అలాంటి భారంను మోయకుండా ప్రస్తుతంను ఎంజాయ్ చేస్తాను. ఇప్పటికిప్పుడు ఏం చేస్తే బాగుంటుంది అనేది నేను ఆలోచిస్తాను. అందుకే వచ్చిన ప్రతి ఒక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని భావిస్తాను. సినిమాల పట్ల నాకు ఉన్న అభిరుచి, నా ఆసక్తులతో పాటు నా డాన్స్ నన్ను ఇక్కడి వరకు తీసుకు వచ్చాయంది. అయితే కొందరు మాత్రం ఈమె మాటలను తప్పుబడుతున్నారు. మరీ ఇంత బోల్డ్ గా మాట్లాడటం సరి కాదు. నేను చాలా కష్టపడ్డాను, చాలా వ్యూహాత్మకంగా ఇండస్ట్రీలో అడుగు పెట్టి సినిమాలు చేస్తున్నాను అన్నట్లుగా ఇతర హీరోయిన్స్ మాదిరిగా చెప్పాలంటూ శ్రీలీల ఫ్యాన్స్ కొందరు సోషల్ మీడియా ద్వారా హితవు పలికే ప్రయత్నాలు చేస్తున్నారు. మరి వారి మాటలను ఈ అమ్మడు పట్టించుకుంటుందా అనేది చూడాలి. సినిమా ఇండస్ట్రీలో వ్యూహాల కంటే అనూహ్య పరిణామాలు ఎక్కువగా ఉంటాయి. కనుక వేటికి అయినా సిద్ధం అన్నట్టుగా ఉండాలి, ప్రతి అవకాశం ను సద్వినియోగం చేసుకోవడం కోసం కష్టపడాలని కొత్త వారికి శ్రీలీల సలహాలు ఇచ్చింది. ఇటీవలే ఈ అమ్మడు రవితేజ సినిమాలో హీరోయిన్ గా నటించేందుకు ఎంపిక అయ్యింది. మరో వైపు పవన్ మూవీలో కూడా ఈ అమ్మడు నటించబోతున్న విషయం తెల్సిందే.

